# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.18.07.2025.

## హత్య కేసులో నింధితులకు "జీవిత కారాగార శిక్ష " మరియు జరిమానా విధించిన న్యాయస్థానం.

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధి లోని కృష్ణ లంక పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైం.నెంబర్ **613/2023** సెక్షన్ 302 r/w 34 IPC కేసులో నింధితులైన విజయవాడ అజిత్ సింగ్ నగర్ ఏరియాకు చెందిన పిల్లా సుబ్బారావు @ స్వామి (26 సం.) మరియు తూర్పు గోదావరి జిల్లా మాలికాపురం గ్రామానికి చెందిన తుమ్మల సుబ్బారావు @ ఎర్రోడు (22 సం.) లపై నేరం ఋజువైనందున ది.**18.07.2025** వ తేదీన గౌరవనీయులైన 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ శ్రీ బి.అబ్రహాం గారు నింధితులు ఒకొక్కరికి జీవిత కారాగార శిక్ష మరియు రూ.2000/- చొప్పున జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేస్ కు సంబంధించి ఫిర్యాది కూలి పనులు చేసుకుంటూ కృష్ణ లంక పోలీసు స్టేషన్ పరిదిలోని స్వర్గపురి రోడ్డులోని ఇసుక తిన్నెలల పాకలు వేసుకుని జీవిస్తున్నట్లు, ఈ క్రమంలో నిమ్మల శివ (హతుడు) పరిచయమై అతనితో కలిసి పనికి వెళ్ళి సాయంత్రం ఇసుక తిన్నెల లోని పాకలలో ఉంటున్నట్లు, ఈ క్రమంలో ది.**22.11.2023** వ తేదీన మధ్యాహ్నం సమయంలో పిల్లా స్వామి అను వ్యక్తి వచ్చి ఫోన్ ఇచ్చి అమ్మమని చెప్పినట్లు ఈ నేపధ్యంలో శివ ఆ ఫోన్ తీసుకుని పగలగొట్టగా ఈ క్రమంలో వారి మధ్య గొడవ జరిగినట్లు కొద్ది సేపటికి అక్కడ నుండి వెళ్ళిపోయినట్లు సాయంత్రం సుమారు 7 గంటల ప్రాంతంలో పిల్ల స్వామి ఒంటి మీద రక్తపు మరకలతో ఘాట్ వద్ద నుండి కంగారుగా వెళ్ళడం గమనించి

ఇసుకతిన్నెలలోకి వెళ్ళి చూడగా అక్కడ శివ రక్తపు మడుగులో పడి చనిపోయి ఉండటం గమనించి పోలీసు వారికి ఫోన్ చేసి ఫిర్యాదు చేయగా సదరు ఫిర్యాదుపై కృష్ణ లంక సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ మనోహర్ గారు క్రైం.నెంబర్ **613/2023** సెక్షన్ 302 r/w 34 I.P.C గా కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు.

అప్పటి కృష్ణ లంక ఇన్స్పెక్టర్ శ్రీ ఎం.వి.దుర్గా రావు గారు సదరు సంఘటనపై దర్యాప్తు చేయగా ది.**22.11.2023** వ సాయంత్రం పిల్లా సుబ్బారావు @ స్వామి అతని మిత్రుడైన తుమ్మల సుబ్బారావు @ ఎర్రోడుతో కలిసి శివ ఉండే ప్రదేశానికి వెళ్ళి మాట్లాడాలని ఇసుక తిన్నెలలోకి తీసుకువెళ్లినారు, అనంతరం మధ్యాహ్నం జరిగిన గొడవ గురించి మాట్లాడుతూ ఇద్దరు కలిసి ఓపెన్ కట్టర్ ఉపయోగించి శివ చేతి మణికట్టు పై రక్తగాయం చేసి చంపినారు. అనంతరం అక్కడ నుండి పారిపోయినారు. ఈ క్రమంలో ది.**23.11.2023** తేదిన విజయవాడ అజిత్ సింగ్ నగర్ ఏరియాకు చెందిన పిల్లా సుబ్బారావు @ స్వామి (26 సం.) మరియు ది.**28.11.2023** తేదిన తూర్పు గోదావరి జిల్లా మాలికాపురం గ్రామానికి చెందిన తుమ్మల సుబ్బారావు @ ఎర్రోడు (22 సం.) లను ఇన్స్పెక్టర్ శ్రీ ఎం.వి.దుర్గా రావు గారు వారి సిబ్బందితో కలిసి వారిని అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపెట్టడం జరిగింది. అనంతరం ఇన్స్పెక్టర్ ఎ. మురళి కృష్ణ గారు చార్జ్ షీట్ వేయడం జరిగింది.

విచారణ అనంతరం పైన తెలిపిన కేసులో నింధితులైన విజయవాడ అజిత్ సింగ్ నగర్ ఏరియాకు చెందిన పిల్లా సుబ్బారావు @ స్వామి (26 సం.) మరియు తూర్పు గోదావరి జిల్లా మాలికాపురం గ్రామానికి చెందిన తుమ్మల సుబ్బారావు @ ఎర్రోడు (22 సం.) లపై నేరం ఋజువైనందున ది.**18.07.2025** వ తేదీన గౌరవనీయులైన 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ శ్రీ బి.అబ్రహాం గారు నింధితులు ఒకొక్కరికి జీవిత కారాగార శిక్ష మరియు రూ.2000/- చొప్పున జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. జేమ్స్ గారు, ఇన్ చార్జ్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.భాస్కర రావు గారు, సి.యమ్.ఎస్. ఇన్స్పెక్టర్ శ్రీ జగదీశ్వర రావు గారు, ప్రస్తుత కృష్ణ లంక ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్.ఎస్.వి.నాగరాజు గారు మరియు సి.యమ్.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 12 మంది సాక్షులను విచారించడం జరిగింది.

-- XX --